జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
ఆదివారం | 20 | జులై | 2025 • పేజీలు : 3



## ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో రూ.26 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

- లబ్ధిదారులకు అందజేసిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని స్వర్ణకుమారి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పల చంద్రశేఖర



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : స్థానిక ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటళ్లలో అత్యవసర వైద్య చికిత్స పొందిన పేదలను ఆర్థికంగా ఆదుకునేందుకు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో ముఖ్య మంత్రి

మిగతా 2 లో...

# మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు చర్యలు

2 లో..




## వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్

- అన్ని పథకాల అమలు మహిళల పేరు మీదనే
- వైరా నియోజకవర్గ స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి తో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే



## పంచాయతీ కార్యదర్శిపై డిపిఓకి ఫిర్యాదు చేసిన గ్రామస్తులు

- ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల నుంచి డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు గ్రామస్తుల ఫిర్యాదు
- ఆందోళన వ్యక్తం చేస్తున్న గ్రామ ప్రజలు



బోనకల్,జూలై 19: మండల పరిధిలోని రాంపల్లి గ్రామనికి చెందిన గ్రామపంచాయతీ కార్యదర్శి పనితీరు బాగాలేదని జిల్లా పంచాయతీ అధికారి ఆశాలతకు గ్రామస్తులు శనివారం ఫిర్యాదు చేశారు,ఇందిరమ్మ ఇండ్ల పరి శీలనలో భాగంగా రాపల్లి గ్రామ సందర్శనకు వచ్చిన ఆమెకు పంచాయతీ కార్యాలయం

మిగతా 2 లో...

## మహిళలకు మంచినీరు ఏర్పాటు చేయటం అభినందనీయం..

- ఎమ్మెల్యే రాందాస్, ఫాస్ట్ గవర్నర్ కాపా మురళీకృష్ణ..



తల్లాడ(వైరా), జూలై 19 (ప్రజాజ్యోతి న్యూస్): వైరా లయన్స్ క్లబ్ గ్రేట్ విజన్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో వైరాలోని వ్యవసాయ మార్కెట్ ఇందిరమ్మ మహిళా శక్తి సంబరాలు కార్యక్రమంలో పాల్గొన్న సుమారు 5000 మందికి మహిళలకు వాటర్ క్యాన్లు ద్వారా మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేశారు. మంచి నీటి స్టాల్ ను స్థానిక శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్, లయన్స్ కంటి హాస్పిటల్ చైర్మన్ ఫాస్ట్ డిస్టిక్ గవర్నమెంట్ డాక్టర్ కాపా మురళీకృష్ణ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ వైరా లయన్స్ క్లబ్బులు సమాజ సేవలో పాల్గొనటం పట్ల నిర్వాహకులను అభినందించారు. జాబ్ మేళాలో కూడా లయన్స్ క్లబ్ సేవలు మరువలేనివని మేము అడిగిన

మిగతా 2 లో...

# మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు చర్యలు

**ఖమ్మం / వైరా, జూలై –19 ప్రజాజ్యోతి:** మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. ఎమ్మెల్యే, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి, వైరా మార్కెట్ యార్డ్ లో శనివారం నిర్వహించిన వైరా నియోజకవర్గ ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ, ప్రభుత్వం అన్ని పథకాలు మహిళల పేరునే అమలు చేస్తున్నదని తెలిపారు. మహిళలకు లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత కరంట్, వడ్డీ లేని రుణాలు, రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం, రైతు రుణమాఫీ, రైతు భీమా, రైతు భరోసా, రాజీవ్ ఆరోగ్య శ్రీ తో 10 లక్షల వరకు ఉచిత వైద్యం లాంటి ఎన్ని కార్యక్రమాలు చేపట్టామన్నారు. వైరా నియోజకవర్గంలో 200 కోట్లతో సిమెంట్ రోడ్డులు నిర్మించామన్నారు. రాజీవ్ కెనాల్ ద్వారా సాగునీరు అందిస్తున్నామన్నారు. రూ. 125 కోట్లతో యంగ్ ఇండియా స్కూళ్ళు, వంద పడకల ఆసుపత్రి లాంటి అభివృద్ధి పనులు చేస్తున్నట్లు ఎమ్మెల్యే అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అందజేస్తామన్నారు. వైరా నియోజకవర్గ పరిధిలో మహిళల ఆర్థికాభివృద్ధికి 15 స్త్రీటీ సెంటర్లు,



జిరాక్స్ సెంటర్లు 3, ఆర్టీసీ అద్దె బస్సులు 5, వివిధ రకాల యూనిట్ లు మహిళా సంఘాలకు అందజేశామన్నారు. వైరా నియోజకవర్గ పరిధిలో 702 మహిళా సంఘాలకు 77.05 కోట్ల బ్యాంక్ లింకేజీ రుణాలు అందజేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. 4.83 కోట్ల 26 వేల రూపాయలు వడ్డీ లేని రుణాలు మంజూరు చేశామన్నారు. ప్రమాద భీమా క్రింద 60 లక్షలు, 42 లక్షల లోన్ భీమా మంజూరు చేశామన్నారు. నియోజకవర్గ పరిధిలో కొత్తగా 3855 రేషన్ కార్డులు జారీచేసినట్లు, 10882 మంది సభ్యులను కొత్తగా చేర్చడం జరిగినట్లు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. ఏప్రిల్, 2024 నుండి సెప్టెంబర్, 2024 వరకు వైరా నియోజకవర్గ పరిధిలోని 3796 సంఘాలకు 37960 మంది సభ్యులకు 4.24 కోట్లు వడ్డీ లేని రుణాలు ఇచ్చామన్నారు. మహిళా క్యాంటీన్ లు, స్త్రీ టీలు మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సులు, ఇసుక రీచ్ ల నిర్వహణ, షీరాక్స్ కేంద్రాలు, యూనిఫామ్ స్టిచ్చింగ్, కామన్ సర్వీస్ సెంటర్లు, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా పాఠశాలల అభివృద్ధి పనులతో ఆర్థికంగా నిలద్రొక్కుకొని, అంచెలంచెలుగా ఎదిగేటట్లు ప్రభుత్వం సహకరిస్తుందన్నారు. కొత్త రేషన్ కార్డుల క్రింద జిల్లా వ్యాప్తంగా 19690 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు, కొత్తగా 62428 మంది కుటుంబ సభ్యులను రేషన్ కార్డుల నందు నమోదు చేసినట్లు అదనపు కలెక్టర్ అన్నారు. కార్యక్రమంలో వడ్డీ లేని రుణాలు, లోన్ భీమా, ప్రమాద భీమా, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి చైర్మన్ నాయుడు సత్యనారాయణ, డిఆర్డీవో సన్యాసయ్య, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, అదనపు డిఆర్డీవో జయశ్రీ, వైరా మునిసిపల్ కమీషనర్ వేణు, నియోజకవర్గ తహసీల్దార్ లు, ఎంపిడివో లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో రూ.26 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

(మొదటి పేజీ తరువాయి... )

సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి రూ. 26 లక్షలు మంజూరయ్యాయి. ఈ మేరకు శనివారం నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల ఎంపీ క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ తో కలిసి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని స్వర్ణకుమారి జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 80 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎంపీ ప్రత్యేక శ్రద్ధతో వేగవంతంగా చెక్కులు మంజూరవుతున్నాయని అన్నారు. పేదల ఆరోగ్యానికి భరోసానిస్తూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ పాలన సాగుతోందని చెప్పారు. అర్హులంతా సీఎంఆర్ఎఫ్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, నాయకులు పరికపల్లి శ్రీను, కాంపాటి వెంకన్న, ఎయిర్ టెల్ నరసింహారావు, షేక్.మాజీద్, మెండే వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శిపై డిపిఓకి ఫిర్యాదు చేసిన గ్రామస్తులు



(మొదటి పేజీ తరువాయి... )

వద్ద ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు, ఈ ఫిర్యాదులు పంచాయతీ కార్యదర్శి విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ గ్రామ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తుందని వాపోయారు, పంచాయతీ కార్యాలయానికి సమయానికి రాకపోవడం, ఒక్కోసారి ఎప్పుడు వస్తుందో ఎప్పుడు బయటికి వెళ్తుందో ఎవరికి తెలియనీ పరిస్థితి ఉందని తెలిపారు, గ్రామ ప్రజలు ఏదైనా సమస్య పై ఫోన్ చేసిన కనీసం ఫోన్ ఎత్తి సమాధానం ఇవ్వకుండా తిరిగి ప్రజలపై దురుసుగా ప్రవర్తిస్తున్నట్లు జిల్లా పంచాయతీ అధికారి దృష్టికి తీసుకువెళ్లారు, ఇందిరమ్మ గ్రామ లబ్ధిదారుల నుంచి అనుమతులు కాని, బిల్లులుకాని త్వరగా చేయాలంటే లంచం ఇవ్వాలని బెదిరిస్తున్నట్లు జిల్లా పంచాయతీ అధికారికి గ్రామస్తులు తెలిపారు, గ్రామపంచాయతీ ట్రాక్టర్ను పంచాయితీ పనులకు కాకుండా వేరు వ్యక్తుల సొంత పనులకు ఉపయోగిస్తున్నారని ఆమె దృష్టికి తీసుకువెళ్లారు, గ్రామలో డ్రైనేజిలో చెత్త సేకరించడం లేదని తెలిపారు, గ్రామంలో మరణ ధ్రువీకరణ పత్రాలు, వివాహ పత్రాల కోసం వెళ్తే కార్యాలయం చుట్టూ తిప్పించుకుంటూ వారిని డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు వారు తమ ఫిర్యాదులో తెలిపారు, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న రాపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి పై చట్టరీత్యా చర్యలు తీసుకోని తమ గ్రామానికి న్యాయం చేయాలని సుమారు 40 మందితో సంతకాలు సేకరణ చేసి ఫిర్యాదు పత్రాన్ని జిల్లా పంచాయతీ అధికారికి అందజేశారు.

## మహిళలకు మంచినీరు ఏర్పాటు చేయటం అభినందనీయం..



(మొదటి పేజీ తరువాయి... )

వెంటనే డాక్టర్ కాపామురళీకృష్ణ ఇందిరా మహిళా శక్తి సంబరాలు పాల్గొన్న మహిళలకు, డ్వాక్రా సంఘాల మహిళలకు మంచినీటి సౌకర్యాలు ఏర్పాటు చేయడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ కంటి హాస్పిటల్ నిర్వాహకులు ఉంద్రు శ్యాంబాబు, లయన్స్ క్లబ్ సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు, ఎల్ సి ఐ ఎఫ్ కోఆర్డినేటర్ చింతలపూడి వెంకటేశ్వరరావు, గ్రేట్ విజన్ క్లబ్ కోశాధికారి ఉయ్యూరి రామకృష్ణ, మరికంటి రాంగోపాల్ పాల్గొన్నారు.

## జర్నలిస్టుకు పదివేల ఆర్థిక సహాయం

- టి యు డబ్ల్యు జె టిజేఎఫ్ చేయూత



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల పాలైన జర్నలిస్ట్ వెంపటి నాయుడుకు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టి జె ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవిలతో జర్నలిస్టుల బృందం పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. గత కొన్ని రోజులు క్రితం కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయాన్ని దర్శించి కుటుంబ సమేతంగా తిరిగి వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో మన జ్యోతి, వి ఎన్ బి న్యూస్ ఛానల్ ఖమ్మం ప్రతినిధి వెంపటి నాయుడు తోపాటు అతని కుటుంబ సభ్యులకు తీవ్ర గాయాలు అయ్యాయి. విషయం తెలుసుకున్న టీయూడబ్ల్యూజే (టి జె ఎఫ్) జిల్లా కమిటీ స్పందించి ఖమ్మంలోని శ్రీనివాస్ నగర్ ప్రాంతంలో నివాసం ఉంటున్న జర్నలిస్టు వెంపటి నాయుడు నివాసానికి వెళ్లి శనివారం పరామర్శించారు. గాయపడిన కుటుంబాన్ని, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని, ఎటువంటి ఇబ్బంది వచ్చిన తమ దృష్టికి తీసుకురావాలని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ తక్షణ సహాయం కింద పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని జర్నలిస్టు వెంపటి నాయుడుకు అందజేశారు. జర్నలిస్టు వెంపటి నాయుడు ను పరామర్శించిన ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి శెట్టి రజనీకాంత్, ఉపాధ్యక్షులు టి ఎస్ చక్రవర్తి, వనం నాగయ్య, హరీష్, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్ష కార్యదర్శులు యల్లమందల జగదీష్, కర్రిషా అశోక్, ప్రెస్ క్లబ్ కోశాధికారి బిక్కి గోపి, ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి, నాయకులు ,వుల్లోజు రమేష్, నల్లమోతు శ్రీనివాస్, పానకాలరావు, గుర్రం మనోజ్, తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలోనే సొంత ఇంటి కల సాధ్యం

- ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయక్.
- ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ.
- ఆనందాన్ని వ్యక్తపరిచిన లబ్ధిదారులు.



**కారేపల్లి, జులై 19, ప్రజా జ్యోతి :** నిరుపేదలకు ఇందిరమ్మ రాజ్యంతోనే అభివృద్ధి, నిలువ నీడలేని బడుగులకు నిరుపేదలకు సొంతింటి కల ఇందిరమ్మ రాజ్యంతోనే సాధ్యమని కాంగ్రెస్ నాయకులు అన్నారు. శనివారం వైరా వ్యవసాయ మార్కెట్ లో జరిగిన ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా సింగరేణి మండల కేంద్రం నుండి అధిక సంఖ్యలో సభకు తరలి వెళ్లారు. సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, ఎంపీడీవో మల్లెల రవీంద్ర ప్రసాద్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఇండ్ల పట్టాలను అందుకున్న నిరుపేదలు తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఎన్నో ఏళ్ల నుండి ఎదురుచూస్తున్న పేదోడి సొంతింటి కల ఇందిరమ్మ రాజ్యంలో సహకారమైందని, కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక మండల నాయకత్వానికి తాము రుణపడి ఉంటామని ఈ సందర్భంగా లబ్ధిదారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా నాయకురాలు పగడాల మంజుల, ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరీ టోని, ఎస్టీ సెల్ అధ్యక్షులు భీముడు నాయక్, నాయకులు ధారావత్ వినోద్ నాయక్, మహిళా నాయకురాలు నాగవేణి, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వాగులోకి వెళ్ళే రోడ్డుకు మరమ్మతులు చేయించిన కళ్యాణపు వెంకటయ్య

- అడపా అనిల్ చౌదరి సహకారంతో గ్రామంలో అభివృద్ధి పనులు..





**తల్లాడ, జులై 19 (ప్రజా జ్యోతి ):** తల్లాడ మండలం నూతనకల్లు నుండి గూడూరు గ్రామ సమీపంలోని వాగు లోకి వెళ్లే దారిలో విపరీతంగా చెత్త చెదారం, కంపచె ట్లు బాగా పెరిగిపోయాయి. దీంతో నూతనకల్లు గ్రామ ప్రజలు వాగులోకి వెళ్లాలంటే అనేక అవస్థలు పడుతున్నారు. రైతులు పొలాలకు వెళ్లాలన్నా..మహిళలు బట్టలు ఉతకడానికి వాగులోకి వెళ్లాలన్నా.. అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కళ్యాణపు వెంకటయ్య దృష్టికి తీసుకువచ్చారు. దీంతో స్పందించిన ఆయన ఆ రోడ్డులో కంప చెట్లను తొలగించి, ట్రాక్టర్ ద్వారా మట్టిని పోసి రోడ్డుకు మరమ్మతులు చేశారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన విభాగం నాయకులు అడపా అనిల్ చౌదరి సహకారంతో వెంకటయ్య గ్రామ అభివృద్ధి పనులు చేపడుతున్నారు. గ్రామంలో ఉన్న చెత్త చెదరాన్ని తొలగించడంతోపాటు దోమలు రాకుండా మందు పిచికారి చేయించి, ప్రస్తుతం రోడ్డుకు మరమ్మతులు చేశారు. గ్రామంలో వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్న ఆ నాయకులకు గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు వీరబాబు, కపీర్, వీరభద్రం, పాల్గొన్నారు.

## సిపిఐ ఖమ్మం జిల్లా 23వ మహాసభలకు ఖమ్మం నుండి కదలిన నగర ప్రతినిధులు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ఈనెల 19,20వ తేదీల్లో ఖమ్మం జిల్లా మధిర పట్టణంలో జరుగుతున్న భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా 23వ మహాసభలు విజయవంతం చేసేందుకు ఖమ్మం నగరం నుండి పదుల సంఖ్యలో ప్రతినిధులు కదిలి వెళ్ళడం జరిగింది.మహాసభలు మధిర పట్టణంలో రెడ్డి పంక్షన్ హల్ నందు జరుగుతున్న నేపధ్యంలో రెండు రోజుల పాటు పార్టీ నిర్మాణం భవిష్యత్తు కార్యాచరణ జిల్లా ప్రజా సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయాలని మహాసభల నుండి నిర్ణయాలు తీసుకుంటారని పార్టీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా మహాసభలకు మధిర వెళ్ళిన వారిలో ఖమ్మం నగరం టూ టౌన్ ఏరియా కార్యదర్శి యానాల సాంబశివారెడ్డి, త్రీ టౌన్ ఏరియా కార్యదర్శి నూనె శశీదర్,నాయకులు గాదె లక్ష్మీ నారాయణ, మంద వెంకటేశ్వర్లు,పేరబోయిన మోహన్ రావు, షేక్ చానా, జ్వాల నర్సింహారావు, షేక్ సైదా, బోడా వీరన్న, యం.డి.మజీద్, మహిళా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యానికి అనువైన ఉత్పత్తుల ఔషధ కేంద్రం గిరిజన సహకార సంస్థ




**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి :** స్థానిక వీడియోస్ కాలనీ మార్కెట్ లో నెలకొల్పిన సేంద్రియ రైతు బజార్ లో గిరిజన్ ఉత్పత్తుల స్టాల్ నందు స్వచ్ఛమైన సేంద్రీయ పదార్థాలతో అంతర్జాతీయ గుర్తింపు పొందిన ఉత్పత్తులు వివిధ రకాల కాఫీ పౌడర్ తో పాటు ప్రముఖ ప్రపంచ గుర్తింపు పొందిన ప్రధాని మోదీ రుచి చూసి అభినందించిన అరకు కాఫీ పౌడర్, చర్మ సమస్యలు నివారించే జాస్మిన్ సబ్బులు, కిడ్నీ సమస్యలకు ఆమ్లా చూర్ణం, తులసి సంబంధిత పదార్థాలు, ప్రత్యేకంగా తేనె పట్టు నుండి సేకరించిన స్వచ్ఛమైన తేనె వేప నుండి వచ్చే సహజ వనరులతో తయారు చేసిన పలు రకాల ఆరోగ్య సమస్యలుకు పరిష్కారం చూపే ఉత్పత్తులు అతి తక్కువ ధరలలో ప్రజలకు అందుబాటులో ఉంచారు. వారంలో అన్ని రోజులు తమ స్టాల్ అందుబాటులో ఉంటుందని పరిష్కారం లేని ఆరోగ్య సమస్యలను తమ స్వచ్ఛమైన పదార్థాలను వాడి చూడాలని గిరిజన్ స్టాల్ నిర్వాహకులు శ్రీనివాసరావు ఈ సందర్భంగా కోరారు.

## మాణిక్యారం పోడుదారుల సమస్య పరిష్కరించాలి: CPI(ML) న్యూడెమోక్రసీ



**కారేపల్లి, జూలై 19,ప్రజా జ్యోతి :** ప్రభుత్వం పోడుదారుల జోలికి వెళ్లవద్దని చెప్తుతున్నా, పేదలపై పారెస్టు దాడులు కొనసాగిస్తూనే ఉందని సీపీఐ (ఎంఎల్ )న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి వై.ప్రకాశ్ విమర్శించారు. శనివారం సింగరేణి మండలం పేరుపల్లిలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాణిక్యారం `ఎర్రబోడు మహిళా పోడుదారులపై పారెస్ట్ మగ సిబ్బంది దాడులకు దిగటం విచారకరమన్నారు. దీనిపై న్యాయ విచారణచేసి దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్లాంటేషన్ కోసం సాగు చేస్తున్న పోడును ప్రత్యామ్నాయంగా పోడు చూపుతామని హామి ఇచ్చి ప్లాంటేషన్ చేసిన తర్వాత దానిని విస్మరించటం తగదన్నారు. పోడు సమస్యను జఠిలం చేయకుండా సామరస్య ధోరణిలో పరిష్కరించాలని ఫారెస్టు ఉన్నతాధికారులను, అధికారులను కోరారు. సమస్య పరిష్కారం అయ్యేవరకు న్యూడెమోక్రసీ పేదల పక్షాన నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో పీవోడబ్ల్యూ మండల కార్యదర్శి వై.జానకి, ఎన్డీ నాయకులు కంచర్ల శ్రీనివాసరెడ్డి, కోయల శ్రీను, ఆలెం చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## కెబిజిలో స్పాట్ అడ్మిషన్లు:ఎస్ఓ ఝాన్సీ సౌజన్య



**కారేపల్లి, జూలై 19, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, జూనియర్ కళాశాల నందు ఇంటర్మీడి యట్ మొదటి సంవత్సరం MPC నందు 8 సీట్లు, BiPC నందు 8 సిట్లు కలవని కళాశాల స్పెషల్ ఆఫీసర్ ఝాన్సీ సౌజన్య శనివారం తెలిపారు. ఆమె మాట్లాడుతూ కళాశాలలో తెలుగు, ఇంగ్లీష్ మీడియం కలవు. ఈ అవకాశాన్ని మండలంలోని వివిధ ప్రాంతాలలో ఉన్న ఓపెన్ సెమీ ఓపెన్ , పేద విద్యార్థినులు ఈనెల 22వ తారీకు మంగళవారం నిర్వహించు స్పాట్ అడ్మిషన్ ను ఉపయోగించుకోవాలని ఆమె పేర్కొన్నారు.

## గుండెపోటుతో సామిల్ యజమాని బండి లక్ష్మణ మృతి

- మృతదేహానికి పలువురు నివాళులు



**బోనకల్,జూలై 19, (ప్రజా జ్యోతి ):** మండల కేంద్రంలో సామెలు సామిల్ యాజ మాని రావినూతల గ్రామానికి చెందిన బండి లక్ష్మణ (55) శనివారం గుండె పోటుతో అకస్మాత్తుగా మృతి చెందాడు. మృతుడికి భార్య కుమార్తె కుమారుడు ఉన్నారు. గత 30 సంవత్సరాలుగా మండల కేంద్రంలో సామిల్ నడుపుతూ కార్పెంటర్ లకు రైతులకు, కోతమిల్లు యజమానులకు, సుపరిచితుడుగా ఉంటూ మంచి వ్యక్తిగా పేరు తెచ్చుకున్నాడు. మృతదేహాన్ని పలువురు రాజకీయ నాయకులు, మండల ప్రముఖులు సందర్శించి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో,టీడీపీ మండల అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ, శ్రీనివాస సామిల్ యజమాని నిమ్మల రాజశేఖర్,విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం నాయకులు రావుట్ల వెంకటాచారి,పంతంగి శ్రీనివాసరావు,నంచర్ల బ్రహ్మం, రావుట్ల లక్షి నారాయణ, పిట్టల దుర్గారావు తదితరులు ఉన్నారు.

## ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుంది



**బోనకల్,జూలై 19, (ప్రజాజ్యోతి ):** సుమారు 15 సంవత్సరాల తర్వాత ప్రజలు తిరిగి ఇందిరమ్మ గృహాలను నిర్మించుకుంటున్నారని నియోజకవర్గ పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ అన్నారు,శనివారం మండలంలోని రామాపురం గ్రా మంలో పలువురు ఇందిరమ్మ గృహ లబ్ధిదారులకు గృహాల నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు.రాష్ట్రంలో ప్రతి ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.క్లస్టర్ ఇంచార్జ్ పిల్లలమర్రి నాగేశ్వరావు,క్లస్టర్ ఇంచార్జ్ గూడ నరసయ్య శాస్త్రి, ఆత్మా కమిటీ డైరెక్టర్ నల్లమోతు సత్యనారాయణ,గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## నూతనకల్లులో దోమల నివారణకు చర్యలు

- అడపా అనిల్ 10వేలు అందజేత..
- పర్యవేక్షించిన కళ్యాణపు వెంకటయ్య..



**తల్లాడ, జులై 19 (ప్రజా జ్యోతి ):** తల్లాడ మండలంలోని నూతనకల్లు గ్రామంలో సీజనల్ కాలం కావడంతో గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన విభాగం నాయకులు అడపా అనిల్ చౌదరి ఆధ్వర్యంలో దోమల మందు పిచికారి చేశారు. ఆయన అందించిన 10వేల నగదుతో గ్రామంలోని డ్రైనేజీలలో గడ్డి పెరిగి ఇబ్బందులు పడుతున్న ఊరి ప్రజలను దృష్టిలో ఉంచుకొని మందులను పిచికారి చేయించారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కళ్యాణపు వెంకటయ్య ఆధ్వర్యంలో దగ్గరుండి గ్రామంలో దోమల మందును పిచికారి చేయించారు. వర్షాకాలం కావడంతో దోమలతో చిన్నపిల్లలు, పెద్దవారికి వైరల్ ఫీవర్ సోకుతాయనే విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ముందస్తుగా ఈ పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాంబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లాడలో కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం



**తల్లాడ, జులై 19 (ప్రజా జ్యోతి న్యూస్):** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పై ఆరోపణ చేసిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిష్టిబొమ్మను కాంగ్రెస్ నాయకులు శనివారం తల్లాడలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కేటీఆర్ నోటికి వచ్చినట్లు మాట్లాడితే ఊరుకోమని హెచ్చరించారు. గత ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలందరూ బుద్ధి చెప్పినప్పటికీ మార్పు రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోసారి ఇటువంటి పిచ్చివాగుడు తాగితే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ఒక్క సీటు కూడా గెలవరని హెచ్చరించారు. కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.